# భక్తులకు చిరునవ్వుతో సేవలందించండి



20

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ రాజశేఖరబాబు

* 3,130 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు...
* ఏఐ కెమెరాలు, డ్రోన్లతో భక్తుల రద్దీపై నిరంతర నిఘా...
* దసరా ఉత్సవాల భద్రతకు ఆధునిక సాంకేతికత...
* 40 పార్కింగ్ పాయింట్లు, మూడు హోల్డింగ్ ఏరియాలతో ప్రత్యేక ఏర్పాట్లు

ఆంధ్రప్రభ

కృష్ణా । ఎన్‌టీఆర్

ఆదివారం | 11 అక్టోబర్ 2026 | 20 పేజీలు



అంబరాన్నంటేలా..

# అమ్మవారి సంబరం..



* నేటి నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు
* సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఇంద్రకీలాద్రి..
* 25 లక్షల మంది భక్తుల రాక
* ఉదయం 8 గంటల నుండి దర్శనాలు ప్రారంభం..
* బాలాత్రిపురసుందరీదేవిగా తొలి దర్శనం
* సామాన్య భక్తులకు నాలుగు ఉచిత క్యూలైన్లు..
* రూ.1,000తో ప్రత్యేక దివ్య దర్శనం..
* వీఐపీలకు నిర్దిష్ట సమయాలు కేటాయింపు
* ఏఐ నిఘా, డ్రోన్లు, ఫేషియల్ రికగ్నిషన్, వాహనాల తనిఖీలు..
* రోజుకు 15 వేల మందికి అన్నప్రసాదం..
* అందుబాటులో 55 లక్షల లడ్డూలు

వివరాలు 16లో...

## జననం...మరణం ఇకపక్కా లెక్క..

2లో

* సెంటిని హాస్పిటల్లో కాసులకే విలువ
* కనీస సౌకర్యాలు నిల్
* బ్రాంచ్‌లు ఏర్పాటు చేసి ప్రజలను మోసగిస్తున్న యాజమాన్యం
* నేడు తాడేపల్లిలో నూతన బ్రాంచ్ ఏర్పాటు..
* పార్కింగ్ ప్రదేశంలో మెడికల్ షాపులు, ల్యాబ్‌లు
* ఆసుపత్రిలో చేరాక లక్షల్లో ఫీజులు దండుడు..
* యాజమాన్యం తీరు పట్ల విమర్శలు..
* చర్యలు చేపట్టని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు



రోడ్డుపై నిలిపిన వాహనాలు

# వైద్యమే వ్యాపారం

వివరాలు 4లో

వైద్యం వ్యాపారంగా మారిపోయింది. లక్షల్లో ఫీజులు, వేలల్లో మందులకు సంబంధించి బిల్లులు వసూళ్లు చేయటంలో ప్రైవేట్ హాస్పటల్స్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. నియంత్రణ లేని ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ వైద్యఆరోగ్య శాఖ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ ప్రైవేట్ ఆసుపత్రులపై ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదనే విమర్శలు వస్తున్నాయి. రోగి ఆసుపత్రిలోకి చేరాడంటే ఇక ప్రైవేట్ హాస్పటల్స్ కు పండగే. రక్త పరీక్షల పేరిట, స్కానింగ్ పేరిట చిన్న రోగాన్ని పెద్ద జబ్బుగా చిత్రీకరించి వేలాది రూపాయలు దండేసుకుంటున్నాయి. ఒక్కసారి పర్మిషన్ తీసుకున్న తర్వాత ప్రజల నుంచి లక్షల్లో ఫీజులు వసూలు చేయటంలో దిట్టలా ప్రైవేట్ హాస్పటల్స్ మారిపోయాయి. జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారులు తూతూ మంత్రపు ప్రకటనలు జారీ చేయటం తప్ప ఎలాంటి చర్యలు చేపట్టని దుస్థితి నెలకొంది.



పార్కింగ్ ప్రదేశంలో మెడికల్ షాపులు ల్యాబ్‌లు

### సెంటిని హాస్పటల్లో కాసులకే విలువ :-

సెంటిని హాస్పటల్లో వైద్యం కంటే వ్యాపారమే నెంబర్ 1గా అని పలువురు బాధితులు వాపోతున్నారు. వైద్యం కోసం ఆసుపత్రికి వస్తే ఇక అడ్డగోలుగా పరీక్షలు చేసి వైద్యశాలను వ్యాపార కేంద్రంగా మార్చేశారని పలువురు రోగులు వాపోతున్నారు. కాసులకిచ్చే విలువ రోగుల ప్రాణాలకు ఇవ్వటం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం విజయవాడలో సెంటిని హాస్పటల్ నిర్వహిస్తుండగా, అక్కడ ఎలాంటి కనీస సౌకర్యాలు ఉండవని ప్రజలు తెలుపుతున్నారు. హాస్పటల్లో కనీస సదుపాయాలు లేకపోయినా అధికారులు అనుమతులు ఇవ్వటంలో దాదాపు కొన్నేళ్లుగా ఇక్కడ హాస్పటల్ నడుస్తోంది.

- నిఘావిభాగం (ఆంధ్రప్రభ):

ప్రాణాలతో చెలగాటమాడుతున్న

## డీమార్ట్ లిఫ్ట్



* ఎనికెపాడు డీమార్ట్ లిఫ్ట్‌లో భార్యాభర్తలు, ఇద్దరు పిల్లలు బంధీ...
* కరెంటు పోయి మధ్యలో ఆగిన లిఫ్ట్...
* కొన్ని నిమిషాల పాటు లిఫ్ట్‌లోనే ప్రాణభయంతో కుటుంబం...
* పిల్లలతో కుటుంబం లిఫ్ట్‌లో చిక్కుకున్నా స్పందించని సిబ్బంది..

16లో

# జంపింగ్ టైమ్

* స్థానిక ఎన్నికల సమయంలో భారీగా మార్పులు చేర్పులు
* పలు పార్టీల్లోకి జంప్ చేసేందుకు నేతలు సిద్ధం
* కూటమి పార్టీల్లోకి భారీగా చేరేందుకు ఆశావహులు యత్నాలు
* నేతలను ప్రసన్నం చేసుకుంటున్న పోటీలో నిలబడాలనుకునే వ్యక్తులు
* ఇప్పటికే పలు చోట్ల కూటమి, వైసీపీ పార్టీల్లోకి చేరికలు
* ఐదేళ్లు ప్రజాప్రతినిధులుగా ఏలుబడి చేసేందుకు ఉత్సాహం

కృష్ణా బ్యూరో(ఆంధ్రప్రభ): పట్టణాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల సందడి కనిపిస్తోంది. ఎక్కడ ఇద్దరు, ముగ్గురు కూర్చున్న ఏ అభ్యర్థి బరిలో దిగుతారనే చర్చ సాగుతుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసే ప్రక్రియ ప్రారంభిస్తే ఎవరు ఏ పార్టీల్లోకి చేరాలా? అని జంపింగ్లు సిద్ధంగా ఉన్నారు. ఐదేళ్లపాటు ప్రజాప్రతినిధులుగా ఏలుబడి చేయాలని కోరిక కలిగిన నేతలు, కార్యకర్తలు నియోజకవర్గ స్థాయి నేతలను ప్రసన్నం చేసుకుంటూ వారి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఎంపిటిసి, జడ్పీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్లు, మున్సిపాలిటీ ఎన్నికల్లో తాము నిలబడాలనే కోరిక నేతలు నియోజకవర్గ స్థాయి నేతలను కలిసి తమకు అవకాశం

మిగతా 4లో..



# స్థానిక సమరానికి టీడీపీ సిద్ధమా?

- ఎన్నికల ముంగిట.. వర్గపోరు ముదిరేనా?
- నేతల మధ్య విభేదాలు.. క్యాడర్‌లో అయోమయం
- నాయకులు కార్యకర్తల సమన్వయం ఎక్కడ..
- తిరువూరులో తరచూ బయటపడుతున్న వర్గ విభేదాలు
- కొండపల్లిలోనూ రెండు వర్గాల చర్చ
- అధిష్ఠానం చొరవపైనే కూటమి ఫలితాలపై ప్రభావం

**ఎన్టీఆర్ బ్యూరో( ఆంధ్రప్రభ )**స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగేందుకు సమయం దగ్గరపడుతున్న వేళ.. అధికార టీడీపీలో అంతర్గత విభేదాలు ఆ పార్టీకి తలనొప్పిగా మారుతున్నాయి. ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి స్థానిక పాలనపైనా పట్టు సాధించాలని అధిష్ఠానం లక్ష్యంగా పెట్టుకున్నా.. ఎన్టీఆర్ జిల్లాలో కొన్ని కీలక ప్రాంతాల్లో నేతల మధ్య సమన్వయం మాత్రం కొరవడింది. ఒకవైపు ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లు వేగం పుంజుకుంటుండగా.. మరోవైపు పార్టీ నేతల మధ్య ఆధిపత్య పోరు, వర్గ విభేదాలు, బహిరంగ విమర్శలు తెరపైకి వస్తుండటం క్యాడర్‌ను కలవరపెడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో కూటమికి లభించిన ఏకపక్ష విజయాన్ని స్థానిక ఎన్నికల్లోనూ పునరావృతం చేయాలంటే ముందుగా ఇంటిని చక్కదిద్దుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

**సార్వత్రిక ఎన్నికల్లో జైత్రయాత్ర..**

అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోనూ కూటమి అభ్యర్థులే విజయం సాధించారు. ఆ ఫలితాలే ఇప్పుడు స్థానిక ఎన్నికలపై టీడీపీ శ్రేణుల్లో ఆశలు పెంచుతున్నాయి. అయితే అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉన్న రాజకీయ సమీకరణాలు.. స్థానిక ఎన్నికల్లో ఉండవు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ స్థాయిలో అభ్యర్థుల ఎంపిక, వార్డు బలాబలాలు, స్థానిక నాయకుల ఆధిపత్యం, చైర్మన్ పదవులపై ఆశలు కీలకంగా మారనున్నాయి. ఈ నేపథ్యంలో చిన్నపాటి విభేదాలే ఎన్నికల నాటికి పెద్ద సమస్యగా మారే అవకాశం ఉందన్న ఆందోళన పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

**గడువు దగ్గరకు..గుబులు మొదలైనట్టే!**

స్థానిక ఎన్నికలకు సంబంధించి ఇక జాప్యానికి అవకాశం లేని పరిస్థితి ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పులో పంచాయతీరాజ్, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను ఆరు వారాల్లో ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. స్థానిక సంస్థల పాలకవర్గాల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో ఎన్నికలు సకాలంలో నిర్వహించాల్సిన రాజ్యాంగబద్ధ బాధ్యత ఉందని కోర్టు స్పష్టం చేసింది. దీంతో మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలపై రాజకీయ పార్టీల దృష్టి మరింత పెరిగింది. టీడీపీ జాతీయ నాయకత్వం ఇప్పటికే కూటమి భాగస్వామ్య పక్షాలతో సమన్వయం చేసుకుంటూ స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని క్యాడర్‌కు సూచించింది.

**ఆదేశాలు పై నుంచి.. అమలు కిందా?**

చంద్రబాబు, లోకేశ్ స్థాయిలో కూటమి గెలుపు కోసం సమన్వయానికి పిలుపులు వస్తున్నా.. ఎన్టీఆర్ జిల్లాలో క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అంత సులభంగా లేదన్నది బహిరంగ రహస్యమే. ముఖ్యంగా విజయవాడ వంటి అత్యంత కీలకమైన నగరంలో పార్టీ నాయకత్వం, డివిజన్ స్థాయి ఆశావహులు, స్థానిక నేతల మధ్య సమన్వయం అత్యవసరంగా మారింది. విజయవాడ నగర పాలకసంస్థలో వార్డుల పునర్వ్యవస్థీకరణతో పోటీ పరిధి కూడా మారింది. కొత్త డివిజన్లలో టికెట్ ఆశించే వారి సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఒక్కో డివిజన్‌లో ఒకరికి అవకాశం లభిస్తే.. మిగిలిన ఆశావహులను ఎలా సమన్వయం చేస్తారన్నదే కీలకం. టికెట్ దక్కని నాయకులు, అసంతృప్తులు ప్రత్యర్థి శిబిరాలకు వెళ్లకుండా చూడటం పార్టీకి అసలు పరీక్ష. ఇది కేవలం అభ్యర్థుల ఎంపిక సమస్య కాదు. స్థానిక స్థాయిలో ఏ నాయకుడి మాట చెల్లాలి? ఎవరికి పార్టీ బాధ్యతలు దక్కాలి? ఎవరికి టికెట్ ఇవ్వాలి? అనే ప్రశ్నలు వర్గాల మధ్య పోటీకి దారి తీస్తే.. అధికార పార్టీకి ఉన్న సంస్థాగత బలం ప్రతికూలంగా మారే ప్రమాదం ఉంటుంది.

**తిరువూరులో ఆగని వివాదాలు..**

తిరువూరు టీడీపీలో అంతర్గత విభేదాలు గతంలోనే బహిరంగ చర్చకు వచ్చాయి. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మధ్య విభేదాలు పలు సందర్భాల్లో బయటపడుతూ ఉన్నాయి. తిరువూరు నియోజకవర్గంలో రెండు వర్గాలుగా విడిపోయిన ఉన్న క్యాడర్ ఇప్పుడు ఏకతాటిపైకి తీసుకురావడం కష్టంగా మారింది. తిరువూరు మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పదవి కోసం పోటీ మరింత బలంగానే ఉండనుంది. . కౌన్సిలర్ల బలాబలాల్లో మార్పులు, పార్టీల మార్పుల నేపథ్యంలో ప్రస్తుత సమీకరణాలు ఎన్నికల వేళ ఎలా మారతాయన్నది ఆసక్తికరంగా మారింది.

**కొండపల్లిలోనూ అదే కథ..**

కొండపల్లి మున్సిపాలిటీలోనూ టీడీపీ నాయకుల మధ్య వర్గ విభేదాలు ఉన్నాయన్న చర్చ స్థానికంగా ఉంది. అధికారంలో ఉన్న పార్టీ కావడంతో చైర్మన్ పీఠంపై పలువురు ఆశావహులు కన్నేశారు. పదవిపై పోటీ ఒక్కటే అయితే సమస్య కాదు. అదే పోటీ వ్యక్తిగత ఆధిపత్యంగా మారి పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసే స్థాయికి వెళితేనే అసలు ప్రమాదం. స్థానిక ఎన్నికల్లో ఒక్కో వార్డులో అభ్యర్థి వ్యక్తిగత పరిచయాలు, స్థానిక క్యాడర్ బలం, సామాజిక సమీకరణాలు, ప్రత్యర్థి అభ్యర్థులతో సంబంధాలు కీలకంగా మారుతాయి. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను స్థానిక ఎన్నికలకు వర్తింపజేయలేమన్నది రాజకీయ పరిశీలకుల అభిప్రాయం.

**వర్గపోరుకు మరో రూపం....**

టీడీపీలో టికెట్ ఆశిస్తున్న కొందరు నాయకులు అవకాశం రాకపోతే స్వతంత్రంగా బరిలోకి దిగుతామంటూ సామాజిక మాధ్యమాల్లో సైతం ప్రచారం జరగడం దీనిపై రాజకీయ వర్గాల్లో తీవ్ర స్థాయిలో చర్చి కూడా కొనసాగుతుంది . ఈ తరహా హెచ్చరికలు వాస్తవంగా ఎన్నికల బరిలోకి వస్తాయా లేదా అన్నది ఇప్పుడే చెప్పలేకపోయినా.. అభ్యర్థుల ఎంపిక ఎంత సున్నితమైన అంశంగా మారిందో మాత్రం స్పష్టం చేస్తున్నాయి. ఒక్క వెపు అధికార పార్టీ టికెట్ కోసం పోటీ.. మరోవైపు చైర్మన్ పదవులపై ఆశలు.. ఇంకోవైపు ఇప్పటికే ఉన్న వర్గ విభేదాలు.. ఇవన్నీ కలిస్తే రెబల్స్ సమస్య పార్టీకి తలనొప్పిగా మారే అవకాశం ఉంటుంది. అభ్యర్థి గెలిచినా తర్వాత చైర్మన్ ఎన్నిక సమయంలో మళ్లీ వర్గాలుగా విడిపోయే పరిస్థితి రాకుండా ముందుగానే కసరత్తు చేయాల్సిన అవసరం ఉంది.

**కూటమి సర్దుబాట్లు మరో పరీక్ష..**

టీడీపీతో పాటు జనసేన, బీజేపీ కూటమిగా స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాల్సి ఉంది. రాష్ట్ర స్థాయిలో సీట్ల సర్దుబాటు, సమన్వయం కోసం పార్టీలు చర్చలు జరుపుతున్నాయి. స్థానికంగా మాత్రం ఒక్కో వార్డు స్థాయిలోనే పోటీకి అనేక మంది ఆశావహులు ఉండటంతో భాగస్వామ్య పక్షాల మధ్య సీట్ల పంపకమూ సున్నితమైన అంశమే. ఒక పార్టీకి చెందిన ఆశావహుడికి టికెట్ ఇవ్వలేని పరిస్థితిలో అతడిని మరో కూటమి పార్టీ నుంచి పోటీ చేయించే ప్రయత్నాలు జరిగితే.. అది పార్టీ అంతర్గత అసంతృప్తిని మరింత పెంచే అవకాశం ఉంటుంది. కాబట్టి కూటమి సమన్వయం కేవలం పైస్థాయి సమావేశాలతో సరిపోదు. క్షేత్రస్థాయిలోనూ ఒకే నిర్ణయంతో పనిచేసే యంత్రాంగం అవసరం.

**అసెంబ్లీ ఫలితాలే..**

2024లో జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో కూటమి విజయం సాధించింది. అదే ఊపుతో స్థానిక ఎన్నికల్లోనూ అన్ని స్థానాలనూ కైవసం చేసుకోవాలని టీడీపీ భావిస్తోంది. కానీ స్థానిక పోరులో అభ్యర్థి ఎంపికే కీలకం. పార్టీ గుర్తు కంటే స్థానిక సంబంధాలు, వ్యక్తిగత బలం, వర్గ సమీకరణాలు ప్రభావం చూపే సందర్భాలు ఉంటాయి.అందుకే 2024 ఫలితాలను మాత్రమే నమ్ముకుని ముందుకు వెళ్లడం కంటే.. ప్రస్తుతం ఉన్న వర్గ విభేదాలను పరిష్కరించడం, అసంతృప్తులను బుజ్జగించడం, కూటమి పార్టీల మధ్య సమన్వయం, వార్డు స్థాయిలో క్యాడర్ ఏకీకరణపై టీడీపీ దృష్టి పెట్టాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. స్థానిక సమరం దగ్గరపడుతున్న కొద్దీ ప్రత్యర్థుల కంటే ముందుగా ఇంటి పోరే టీడీపీకి పెద్ద పరీక్షగా మారుతోంది. విభేదాలను ఎన్నికల ముందే చక్కదిద్దకపోతే.. అధికారం ఇచ్చిన రాజకీయ బలం స్థానిక స్థాయిలో వర్గపోరుగా విడిపోయే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది.

# బీసీ సంక్షేమానికి ఎంపీ ఆర్ కృష్ణయ్య నిధులు కేటాయింపు



**చింతలపాడుకు రూ. 15 లక్షలు..!**

**ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో మంజూరు పత్రం స్వీకరించిన కూటమి నేతలు, టీడీపీ బీసీ నాయకులు**

**నందిగామ అక్టోబర్ 10(ఆంధ్రప్రభ)**చందర్లపాడు మండలం చింతలపాడు గ్రామంలోని ముస్లిం శ్మశానవాటికకు ప్రహరీ గోడ నిర్మాణం కోసం రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఎంపీ లాడ్స్ నిధుల నుంచి రూ.15 లక్షలు మంజూరు చేయాలని సిఫార్సు చేస్తూ మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కూటమి నేతలు, తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య చేతుల మీదుగా మంజూరు పత్రాన్ని స్వీకరించారు. చింతలపాడు గ్రామంలో ముస్లిం శ్మశానవాటికకు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టేందుకు ఈ నిధులుఉపయోగపడనున్నాయి. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి, ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టేందుకు ఈ ప్రతిపాదన దోహదపడనుంది.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా ఈ పనికి రూ.15 లక్షలు కేటాయించాలని సిఫార్సు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. స్థానిక ప్రజల అవసరాలను సంబంధిత ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి, అభివృద్ధి పనుల కోసం సమన్వయంతో ముందుకు సాగుతున్నట్లు ఈ కార్యక్రమం తెలియజేస్తోంది. ప్రజా అవసరాలకు ప్రాధాన్యం.. అభివృద్ధి పనుల సాధనకు సమన్వయంనియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు సమన్వయంతో కృషి చేయడం ద్వారా ప్రజలకు అవసరమైన వసతులు కల్పించే దిశగా అడుగులు పడుతున్నాయి. చింతలపాడు గ్రామానికి సంబంధించిన ఈ నిధుల సిఫార్సు కూడా అందులో భాగంగా నిలుస్తోంది.ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంఘం ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్, తెదేపా నేత యాలగల నుకాణమ్మ, కూటమి నేతలు, టీడీపీ బీసీ నాయకులు పాల్గొన్నారు.


**CHANGE OF NAME & SURNAME**

I, **SIVAJYOTHI DEVU** (old name) C/o **Devu Ravindra Kumar,** Flat no 102 DNDL Smart city, opposite Hosanna mandir, Nallapadu, Guntur district Andhra Pradesh 522005. I have changed my name as **BANGARU JYOTHI** (New name). Hereafter my name is known as **BANGARU JYOTHI** (New name) C/o **Devu Ravindra Kumar.**

इंडियन बैंक | Indian Bank | इलाहाबाद | ALLAHABAD

**ఇండియన్ బ్యాంక్** | **మొగల్రాజపురం శాఖ, విజయవాడ, ఫోన్: 991222 3803**

**స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన** (అపెండిక్స్-IV-A (నిబంధన 8(6) అంశాలు చూడండి)

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను **ఇండియన్ బ్యాంక్, మొగల్రాజపురం శాఖ** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే **ప్రతీకాత్మక / నిర్మాణాత్మక / భౌతిక స్వాధీనం** చేసుకున్న సదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అది"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా **తేది. 28-10-2026 న** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. **తేది.09.10.2026** నాటికి **మొత్తం బకాయి రూ. 5,91,78,664/-** మరియు **తేది:10.10.2026** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో సహా.

**1.శ్రీమతి అరసవిల్లి వీర వెంకట లక్ష్మి, భర్త: శ్రీ అరసవిల్లి దుర్గారావు (రుణగ్రహీత & తనఖాదారు)**
**2.శ్రీ.అరసవిల్లి మురళీ మనోహర్ సిద్ధార్థ, తండ్రి: శ్రీ అరసవిల్లి దుర్గారావు (రుణగ్రహీత)**
**3.శ్రీ.అరసవిల్లి దుర్గారావు తండ్రి: శ్రీ సన్యాసి (హామీదారు)**
**4.శ్రీ.అరసవిల్లి సత్య నాగ వెంకట లక్ష్మి దుర్గా ప్రసన్న, తండ్రి: శ్రీ అరసవిల్లి దుర్గారావు (హామీదారు)**
**5.శ్రీ.అరసవిల్లి సాయిస్వరాజ్ (హామీదారు) మరణించినందున:**
**5(i) శ్రీ అరసవిల్లి దుర్గారావు తండ్రి: సన్యాసి 5(ii) శ్రీమతి అరసవిల్లి వీర వెంకట లక్ష్మి, భర్త: శ్రీ అరసవిల్లి దుర్గారావు,**
**పై అందరి నివాసం:** డోర్ నెం.32/26-53, ఏలూరు రోడ్, మాచవరం, ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర, విజయవాడ -520004 & డి.నెం.32-26-5/5, మా సూపర్ మార్కెట్ పక్కన, డివైన్ స్ట్రీట్, మాచవరం, విజయవాడ - 520004

**తాకట్టు పెట్టిన ఆస్తుల వివరాలు:** ఆంధ్రప్రదేశ్, NTR జిల్లా, గుణదల, విజయవాడ తూర్పు జ్యుడిషియల్ పరిధి, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ నందలి మాచవరం దగ్గర, ఏలూరు రోడ్, పాత మున్సిపల్ వార్డ్ నెం 27/3, ప్రస్తుత వార్డ్ నెం 6, రెవెన్యూ వార్డ్ నెం 16, బ్లాక్ నెం 09, ఎన్.టి.ఎస్ నెం 23/2పి మరియు 24, తదుపరి నెం 23/2పి, 24/1, పాత అసెస్మెంట్ నెం.24673/బి, 24806/I, తదుపరి అసెస్మెంట్ నెం.203214, 203215, 204048 మరియు 204049, ప్రస్తుత అసెస్మెంట్ నెం.1073098209, 1073098210, 1073099043 మరియు 1073099044, డోర్.నెం.32-26-53 మరియు 32-26-53/1 నందలి 580.00 చదరపు గజాలు లేదా 484.95 చదరపు మీటర్ల విస్తీర్ణం గల, ఆర్.సి.సి. పైకప్పుతో కూడిన గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు నివాస భవనం. సెర్సాయ్ ఐడి: **200074333340**, **హద్దులు: తూర్పు:** వేమూరు శోభారాణి ఆస్తి, **దక్షిణం:** ఇతరుల ఆస్తి, **పడమర:** సురేంద్ర టవర్స్, **ఉత్తరం:** ఏలూరు రోడ్ గా పిలువబడే మున్సిపల్ రోడ్.

**రిజర్వు ధర : రూ.5,00,00,000/-, ధరావతు : రూ.50,00,000/-,బిడ్ పెంపుదల మొత్తం : రూ.1,00,000/-, ఆస్థి ఐడి.IDIB7521982494**

పై ఆస్తులపై ఋణభారాలు : **లేవు** (గమనిక: బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సంతకం సర్టిఫికేట్ అవసరం లేదు)

**ఇ-వేలం తేది మరియు సమయం : 28-10-2026, ఉ॥ 11 గం॥ల నుండి మ॥ 05.00 గం॥ల వరకు**

బిడ్డర్లు ఆన్ లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB Alliance Pvt Ltd** వారి వెబ్‌సైట్ **https://baanknet.com** ను సందర్శించగలరు. సాంకేతిక సహాయం కొరకు ఫోన్ నెంబర్ :82912 20220 కు కాల్ చెయ్యగలరు. రిజిస్ట్రేషన్ స్టేటస్ మరియు **EMD** స్టేటస్ కొరకు **support.baanknet@psballiance.com** కు ఈ-మెయిల్ చేయగలరు.

ఆస్తి వివరాలు, ప్రాపర్టీ ఫోటోగ్రాఫ్, వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://baanknet.com** ను సందర్శించగలరు. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం దయచేసి హెల్ప్ డెస్క్ నెంబరు: 82912 20220 ను సంప్రదించండి **https://baanknet.com** వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించాలని బిడ్డర్లకు సూచించబడింది.

**తేది :09-10-2026, ప్రదేశం: మొగల్రాజపురం** — **సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్**

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ**

**శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత వైకుంట వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము**

**మంటాడ గ్రామము, పమిడిముక్కల మండలం, కృష్ణాజిల్లా,**

**సీల్డ్- టెండర్ కమ్ బహిరంగ వేలం ప్రకటన**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలము, మంటాడ గ్రామములో వేంచేసియున్న శ్రీ అలివేలుమంగా, విద్మావతినిమేత, వైకుంట వెంకటేశ్వర స్వామివారి దేవస్థానమునకు చెందిన వివిధ ఐటములకు, సంబంధించి తెలిపిన, వివరముల నిమిత్తం,ది. 22.10.2026, తేదీన, గురువారం ఉదయం, 11 గం॥లకు సీల్డ్-టెండర్-కమ్, బహిరంగ వేలం దేవదాయ, ధర్మదాయ అధికారుల సమక్షములో, జరుగును. కావున, ఆసక్తిగలవారు, టెండర్ దారు తప్పని సరిగా ఆధార్ కార్డ్, మరియు వస్తు సేవల పన్ను ఖాతా నెంబర్/G.S.T. కలిగినవారు కార్డు నకళ్ళను దేవస్థానము కార్యాలయము నందు సమర్పించి ఈ క్రింది తెలిపిన టెండర్ ధరావతులను, డి.డి./నగదు,రూపములో రూ. 500 చెల్లించి టెండర్ షెడ్యూల్ పొందవలయును.

| నెం. | వస్తు వివరములు | ధరావత్తు | కాలపరిమితి |
|---|---|---|---|
| 1. | శ్రీ స్వామివార్ల దేవస్థానములలో కళ్యాణములు సుదర్శన హోమములకు మరియు పర్వదినములలో కొబ్బరికాయలు, తమలపాకులు పూజద్రవ్యములు సరఫరా చేయు లైసెన్స్ హక్కునకు.. | 25,000/- | 1-11-2026 నుండి 31-10-2027 వరకు |
| 2. | శ్రీ స్వామివార్ల దేవస్థానములో మహా నివేదన, నిత్య ప్రసాదములు,లడ్డు ప్రసాదములు కొరకు, పచారీ సరుకులు సరఫరా చేయు లైసెన్స్ హక్కునకు | 1,00,000/- | 01-11-2026 నుండి 31-10-2027 వరకు |
| 3. | శానిటరీ వస్తువులు సరఫరా చేయు లైసెన్స్ హక్కునకు | 25,000/- | 01-11-2026 నుండి 31-10-2027 వరకు |
| 4. | పూల దండలు, గజమాలలు, విడిపూలు, నిత్య వారి పర్వదినములలో సరఫరా చేయు లైసెన్స్ హక్కునకు. | 50,000/- | 01-11-2026 నుండి 31-10-2027 వరకు |
| 5. | ఉభయ దాతలకు శేషవస్త్రాములు, కండువా, రవిక సరఫరా చేయు లైసెన్స్ హక్కునకు. | 50,000/- | 01-11-2026 నుండి 31-10-2027 వరకు |
| 6. | శ్రీ స్వామివార్లకు అమ్మవార్లకు భక్తులు సమర్పించిన పంచెలు, చీరలు ప్రోగుచేసుకోను లైసెన్స్ హక్కునకు. | 50,000/- | 01-11-2026 నుండి 31-10-2027 వరకు |
| 7. | లడ్డు, ప్రసాదం తయారు మరియు ప్యాకింగ్ చేయు లైసెన్సు హక్కునకు. | 10,000/- | 01-11-2026 నుండి 31-10-2027 వరకు |
| 8. | లడ్డు, ప్రసాదములు, పులిహోర ప్రసాదములు ప్యాకింగ్, కవర్సు, సప్లయ్, చేయు లైసెన్సు హక్కుకొరకు. | 25,000/- | 01-11-2026 నుండి 31-10-2027 వరకు |

1 .శ్రీయుత కమీషనర్, దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆంధ్రప్రదేశ్ అమరావతి, గొల్లపూడి వారి ఆదేశములు, ప్రకారం, సర్క్యులర్ ఇన్ ఆర్.సి.నం.డిపి 2019/25026/1. తేది- 25-09-2019 షరతుల ప్రకారము టెండర్లను వేయవలెను.

2. దేవదాయ ధర్మదాయ శాఖ హిందూ మత సంస్థ అయినందున హిందువులు మాత్రమే పాటలో పాల్గొనుటకు అర్హులు మరియు దేవాలయమునకు ఏ విధమైన బకాయిలు వున్నవారు గానీ, కోర్ట్ వ్యాజ్యములు వున్నవారు గానీ ఈ టెండరు దాఖలు చేయుటకు / బహిరంగ వేలం పాటలో పాల్గొనుటకు అనర్హులు

**టెండర్ షెడ్యూలు ఇచ్చు తేదీ : 19-10-2026 ఉదయం 10:00ల నుండి 21-10-2026 సాయంత్రం 5.00 గం॥ల వరకు.**
**పూర్తి చేసిన టెండర్ షెడ్యూలు స్వీకరించు తేదీ : 22-10-2026, ఉదయం 10 గం॥ల వరకు.**
**టెండర్ తెరుచు తేదీ : 22-10-2026 ఉదయం 11:00 గం॥ల నుండి**

ఇతర వివరములకు దేవస్థానం కార్యాలయము పనివేళలలో తెలుసుకొనగలరు
ఫోన్ నెం- 9701335070 / 7093880857.

**అగస్త్యరాజు రామమోహనరావు, వ్యవస్థాపక ధర్మకర్త. మరియు, ధర్మకర్తల మండలి, సభ్యులు.** — **కార్యానిర్వాహణాధికారి**